ఒంటిమీద నూలుపోగైనా లేని విషయాన్ని ఆమె ఎందుకు గ్రహించలేదు?

# చ్ఛాదన

గంటి రమాదేవి కధ

గుర్రం దౌడుతీస్తూ వుంది. నూనూగు మీసాల జయంత్ దానిమీద కూర్చుని ప్రయాణిస్తున్నా అతని మనసు శార్వాణి చుట్టూ తిరుగుతూ వుంది.

కర్పూరపురంలో సాళ్వరాయలు చీనిచీనాంబరాలు తయారు చేస్తాడు.

గాలికి బరువుండొచ్చేమోగాని ఆ అంబరాలకు విలువే తప్ప పీడనశక్తి లేదు. కళ్లు చెదరగొట్టే కళే తప్ప, ఏ శరీరాన్ని తన బరువుతో బాధించే వికృతతత్వం కాదు.

''శార్వాణీ! కర్పూరపురంలో మీ బావ దగ్గర్నుంచి, ఏడుమల్లెల ఎత్తున్న వస్త్రాలను నీకోసం తెస్తాను—'' జయంత్ అన్నాడు.

కళ్లెత్తి చూసింది శార్వాణి.

మొగ్గగా వున్న కలువపువ్వు నిండుగా నవ్వినట్లయింది.

''ఎప్పుడు?''అడిగిందామె.


''రేపుదయాన్నే'' అన్నాడు జయంత్.

* * *

పూతపూసిన గున్నమామిడి తోపులోనుంచి గుర్రం మెల్లగా పోతూవుంటే, అక్షోణీల పూల వాసనలకూ, మకరందానికి ఆశపడ్డ తేనెటీగ కూటములు ఝుమ్మని చెదిరి, మరలా పూలతో చేరి పోతున్నాయి.

అపరాహ్ణపువేళ మజిలీలో ఆగాడు. యవ్వనంలో మిడిసిపడే పసిడి ఛాయలు రాచమర్యాదలు అనుభవిస్తూ శార్వాణిని తలుచుకుంటూ ఆ రాత్రి అక్కడే వుండిపోయాడు.

తెల్లవారుఝామున లేచి, కాలకృత్యాలనంతరం, గుర్రాన్ని శరవేగంగా కర్పూరపురం వైపు నడిపాడు.




తెల్లటి సూర్యకాంతి కర్పూరపురం పట్టణంపైపడుతూ వుండగా సాళ్వరాయలు ఇంటి తలుపు తట్టాడు.

క్షణాల్లో తలుపు తెరుచుకుంది—

పద్మిని!

పద్దెనిమిది శరదృతువుల వెన్నెల ఆమె శరీరంలో నిండి వుంది.

జయంత్ దాదాపు అదేవయస్సువాడు.

"అభ్యంగన స్నానం చేస్తూన్నాను. ఈ పదిరోజులుగా క్షణమొక యుగంగా గడుపుతున్నాను— ఇంత ఆలస్యమైందేం—" అని నాలుక కరుచుకుంది పద్మిని.

వచ్చినది సాళువరాయలని భ్రమించింది ఆమె.

జయంత్ కళ్ళల్లో మెరుపు మెరిసింది!

అతని గుండెల్లో అగ్నిపర్వతం బద్దలయింది!

పద్మిని అందాలరాశి.

పరిపూర్ణ యవ్వనవతి.

అలాటిది అభ్యంగనస్నానం చేసి, తొందరలో అలాగే వచ్చేసింది.

"జయంత్! రా! లోపలికి! శార్వాణి ఎలా వుంది?" అడిగింది.

జయంత్ అప్రయత్నంగా లోపలకు వెళ్లాడు.

పద్మిని అతని వెనకే తలుపులు మూసింది.

విశాలమైన ఇల్లు.

రంగుటద్దాలలో నుంచి సూర్యకాంతి ఇల్లంతా పరుచుకుంటూ వుంది.

సంభ్రమం నుంచి ఇంకా తేరుకోలేదు జయంత్.

పసి నిమ్మకాయ శరీరచ్ఛాయ పద్మినిది.

అభ్యంగన స్నానపు తాలూకు నీటి బిందువులు, తామరాకుపై నీటిబొట్టులా ఆమె శరీరంపై మెరుస్తున్నాయి.

జయంత్ శరీరం నిక్కబొడుచుకుంది.

పద్మిని శరీరంపై ఒక వస్త్రం మాత్రం వుంది. నల్లటి కుటిల కుంతలాల నీటిని పీల్చే ఒకే ఒకవస్త్రం. పోతపోసినబంగారు విగ్రహానికి చలనమొచ్చినట్టు, పద్మిని నగ్నంగా అతని ముందు నిలబడింది.

తను దిగంబరంగా వున్నానన్న విషయం ఆమెకు తెలియదు.

పొగమంచు బరువున్న వస్త్రాలు ధరించిన ఆమెకు తాను వివస్త్రగా వున్నట్టు తెలియదు.

బంగారుగాజుల మంద్రస్వరం, కోటి వీణల కర్ణాకర్ణి రవం ఆమె గొంతు.

లయబద్ధంగా కదిలే బంగారు అరటిబోదెల వంటి ఆచ్ఛాదన లేని ఆమె తొడలు. వంపు తిరిగిన పిక్కలు. సహజమైన వర్ణంలో కలిసిపోయిన కాలిమట్టెలు.

నిర్మలమైన ఆమె వదనం. రంగుటద్దాల సూర్యకాంతిలా మరింత అందంగా వుంది. సూటైన ముక్కు మీద రవ్వల నత్తు. ప్రతిఫలించిన సూర్యకాంతి ఆ రవ్వపై పడి మరింత వన్నెకెక్కింది.

"చ్ఛాదన" మెల్లగా గొణిగాడు జయంత్.

అతని ఎదురుగా సజీవ నగ్న స్వర్ణ ప్రతిమ.

"జయంత్! ఎప్పుడనగా బయలుదేరావో, నీ కోసం ఏలకులూ, చీనీ భస్మం, తేనె కలిపిన వేడి పాలు తెస్తాను" అని— "నువ్వూ రా— వంటింట్లోకి. ఒక్కడవు ఇక్కడేం చేస్తావు—" అని చెయ్యి పట్టుకుని లోపలకు నడిపించుకుపోయింది పద్మిని.

"చ్ఛాదన—" మళ్ళీ గొణిగాడు, జయంత్—

"చ్ఛాదనా—" అని ఇంటి పైకప్పు చూసి— "అదే ఇల్లు చీకటిగా వుండకూడ

దని, మీ అన్నగారు పెట్టించారు'' అంది.

జయంత్ మాట్లాడలేకపోయాడు.

తాను పూర్తి నగ్నంగా వున్న విషయం ఎలా తెలుస్తుంది ఆమెకు.

శార్వాణి కంటే అందంగా వుంది పద్మిని.

అందమైన ముఖం. రసాలసాల వృక్షానికి పండిన రెండే రెండు పరిపూర్ణ, రసభరితమైన పండ్లు— సూత ఫలాలు.

నున్నటి, సన్నటి ఎడారిలో ఒయాసిస్సులా ఆ నాభిస్థానం.

పద్మిని పాలు ఇచ్చింది జయంత్‌కు.

''ఇప్పుడే వంటచేస్తా— నువ్వూ ఇక్కడే కూర్చో— శార్వాణి బాగా వంట చేస్తుందా?'

అని కూరల బుట్ట కోసం క్రిందకు వంగింది.

సెలయేటి మిలమిలల్లో కదిలే చేపపిల్లి చిరుకదలికలో ఆమె శరీరం విల్లులా వంగి తళుక్కున రంగుల ప్రపంచాన్ని సృష్టించింది

ఎలా ఈమెకు చెప్పాలి? ''చ్ఛాదన'' అంటే అర్థం చేసుకోదేం? మధనపడుతున్నాడు జయంత్.

కత్తిపీట తీసుకుని కూరలు తరుగుతూ మాట్లాడుతూ వుంది.

పొయ్యిలో కట్టెలు తోస్తూ వంగి, దాన్లోకి గాలి వూదుతూ అనేక భంగిమలలో పద్మినిజయంత్‌కుచిత్రంగాగోచరమయింది.

పద్మిని పూర్తిగా వికసించిన పుష్పమైతే శార్వాణి ఇంకా పరిణామ దశలోనే వుంది.

వంట పూర్తయింది.

జయంత్‌కు పీట వేసి, అరటి ఆకు పరిచింది.

తను ఎదురుగా కూర్చుని వడ్డిస్తోంది.

''చ్ఛాదన—చ్ఛాదన'' ఈసారి గట్టిగా అన్నాడు జయంత్.

పద్మిని పైకి చూసింది. నవ్వింది.

''ఇక్కడ అద్దాలు పెట్టించలేదు. ఒక రథసప్తమి నాడుతప్ప, సూర్యకాంతివంట

## 'హీరో'యిన్



*ఆంధ్ర, తమిళనాడులకు చెందిన సినీరంగంలో ... విజయశాంతిని 'హీరో'గానే పరిగణిస్తారు! ఆమె తీసికునే పారితోషికం నెంబర్‌వన్ హీరోలకు మించి ఉందని చాలామంది గుసగుసలాడుకుంటున్నారు! అదే విషయాన్ని విజయశాంతిని అడిగినపుడు, 'నా దగ్గర ఎంతో టాలెంట్ ఉంది— దాన్ని ఉపయోగించుకోలేకపోతే... దేవుడు కూడా నన్ను క్షమించడు— అందుకే దాన్ని క్యాష్ చేసుకుంటున్నానని హీరోలాటి హీరోయిన్ ఘంటాపథంగా చెప్తోంది! దటీజ్ విజయశాంతి!!*

— జూపిటర్

మీద పడకూడదు. అందుకే మీ అన్నగారు పైన కప్పు పూర్తిగా వేయించారు.

క్రమంగా అపరాహ్ణమైంది. పసిడిబొమ్మ లాటి అందాల భరిణె నగ్నసౌందర్య కనువిందు చేస్తున్నా జయంత్‌కు ఇబ్బందిగానే వుంది. కళ్ళు మూయడం గాని, తలపక్కకు పెట్టడంగాని చేస్తే, తన చేష్టల ద్వారా ఆమెను అవమానపరిచినట్టు అవుతుంది కదా!

ప్రొద్దు వాలూరుతున్నప్పుడు హఠాత్తుగా తట్టింది జయంత్‌కు.

"వదినగారూ!" అని పిలిచాడు.

లోపల గదిలోనుంచి వచ్చింది పద్మిని.

వాడిపోని పద్మం ఆమె.

"నేను విపణి వీధి వరకు వెళతాను. మీ చెల్లెలకు చీనాంబరాలు తీసుకుపోవాలి. దానికి అన్నయ్యగారు రావాలి. మీది కర్పూరపురం కదా. కర్పూరం క్రయం చేసుకోవాలి. మరిన్ని ముత్యాలు, సువర్ణం కూడా—"

జయంత్ విపణి వీధిలో కొన్నది రెండు కుంకుమ భరిణెలు. ఒక దాన్ని పసుపుతో మరో దాన్ని కుంకుమతో నింపాడు.

పులి చర్మపు ముక్కలున్న బత్తాయిలు, వంగదేశపు అనాసలు, ఆంధ్రదేశపు రసాఫలాలు కొన్నాడు. కరవీచికల విపణిలో రంగులద్దిన నేత చీరెలు కొన్నాడు.

గుర్రం మీద పెట్టుకుని పద్మిని ఇంటి ముందు వాలాడు.

"వదినగారూ! వదినగారూ!" అని పిలిచాడు.

తలుపు తీసింది పద్మిని.

చెయ్యెత్తు విగ్రహం— పాలరాతి నునుపు శరీరం సాయంకాలపు నీరెండలో, బంగారపు గుళికెలో ముత్యపునీరు పోసినట్లు ప్రతిఫలించింది.

తలుపు మూసి, తను తెచ్చిన మూటలు తెరిచాడు.

"పళ్లెం తెండి" అని అడిగాడు.

వెనక్కు తిరిగింది.

నాట్యం సహజంగానే తెలిసిన నర్తకి పిరుదుల్లా కదులుతున్నాయి.

ఆమె తెచ్చింది.

పళ్లెంలో పెట్టాడు తను తెచ్చిన ఫలాలు, కుంకుమ పసుపు— బట్టలు.

"పూలకన్నా తేలికైన బట్టలు కట్టే మీకు ఈ ముతక బట్టలు బరువనిపించవచ్చు. ఇది నా కానుక— కొంగు పట్టండి—" అన్నాడు.

అప్పుడు చూసుకుంది పద్మిని!

అప్పుడు తెలుసుకుంది కారణం!!

తూనీగ బరువైనా లేని బట్టలు కట్టిన తనకు ఎందుకు తెలియలేదో— తాను నగ్నంగా వున్నట్టు!!

సోదరి భర్తను చూసిన ఆనందంలో తన మేను తానే మరచినట్టు!!!

గిరుక్కున తన గదిలోకి వెళ్లిపోయింది.

కొన్ని క్షణాల తర్వాత బయటకు వచ్చింది.

బట్టల్లో ఇంకా అందంగా వుంది పద్మిని.

ఆమె తనకొంగు పట్టింది.


అప్పుడు అర్ధమైంది ఆమెకు— జయంత్ "ఛాదన" అని పదేపదే ఎందుకన్నాడో "ఛాదన" అంటే కప్పేదికదా అని అర్థం.

పళ్ళు, కుంకుమభరిణెలు, చీరె ఆమె కొంగున పడేశాడు జయంత్.

ఆమె కాళ్లకు నమస్కారం చేసాడు.

* * *

(ఇది వందల ఏళ్ల క్రితం జరిగినది— ఇప్పుడైతే దీని పరిణామం ఎలా వుండేదో వూహించడానికి రచయిత కానక్కరలేదు). ✱






## తెల్లమచ్చలు

30 గంటలలోనే తెల్లమచ్చలు మార్పు చెందడం ప్రారంభం. మరియు సహజమైన శరీరపు రంగులోనికి మారుతుంది. 7 రోజులకు మందు ఉచితం.

## నెరసిన జుట్టు



ఆయుర్వేద వైద్యంతో జుట్టు అకాల నెరవును అరికడుతుంది. తెల్లని జుట్టును నల్లగా మారుస్తుంది. జుట్టు రాలడాన్ని అరికడుతుంది. చికిత్స కోసం వెంటనే వ్రాయండి. ఒక సీసా రూ.35/- మూడుసీసాలు రూ.90/- పరీక్షకై మందు ఉచితం

## గుప్తరోగములు



స్త్రీ పురుషులు, దీర్ఘస్ఖలనం, శీఘ్రస్ఖలనం, అంగం బలహీనత, నపుంసకత్వం, వీరనం, గనేరియా తదితర సుఖవ్యాధులతో బాధపడుతున్నారా! స్త్రీలు లికోరియా, సంతానహీనత, ఋతుక్రమ లోపాలు, నెన్ను నొప్పులతో బాధపడుతున్నారా! చింతించకండి. మా నూతన పద్ధతిలో పరీక్షకై 7 రోజుల మందు ఉచితం. వ్యాధి వివరాలు తెలపండి. తప్పక ఫలితం వుంటుంది. చికిత్సకై సంప్రదించండి.

VIDYA MK MATHUR (MK)
P.O. Katri Saral (Gaya)